క్లుప్తంగా

పెసా గ్రామసభలు



తిమ్మంపేటలో నిర్వహిస్తున్న గ్రామసభ

ములకలపల్లి: మండలకేంద్రంతోపాటు, పొగళ్లపల్లి, తిమ్మంపేట, చాపరాలపల్లి జీపీ కార్యాలయాల్లో శుక్రవారం పెసా గ్రామసభలు నిర్వహించారు. సీతారామ ఎత్తిపోతల పథకం డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ నిర్మాణానికి కావాల్సిన భూముల వివరాలు తెలియజేశారు. ఆయా భూముల సర్వే నంబర్లను చదివి వినిపించారు. ఆయా గ్రామసభల్లో సీతారామ ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎస్‌డీఎల్‌సీ) కార్తీక్ పాల్గొని మాట్లాడుతూ.. నిర్వాసితులకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధర కన్నా నాలుగు రెట్లు అదనంగా పరిహారం అందజేస్తామన్నారు. అభ్యంతరాలుంటే తహసీల్‌లో సంప్రదించాలన్నారు. తహసీల్దార్ గుడ్ల పుల్లారావు, ఎంపీడీఓ జి.రేవతి, జీపీ కార్యదర్శులు ఉన్నారు.

చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

మణుగూరు రూరల్: చైనా మాంజాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మణుగూరు డీఎస్పీ వంగ రవీందర్‌రెడ్డి దుకాణదారులను హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గాలిపటాల దుకాణాల్లో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ.. చైనా మాంజాల వాడకం వల్ల మనుషులకు, పక్షులను ప్రాణహాని జరుగుతుందని, మాంజా దారాన్ని విక్రయించొద్దన్నారు.

మసీద్ సదర్‌గా సికిందర్

ములకలపల్లి: ములకలపల్లి జామా మసీద్ సదర్‌గా మహమ్మద్ సికిందర్ నియమితులయ్యారు. మండలకేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు. నాయబ్ సదర్‌గా ఎండీ.అబ్దుల్ రహీం, సెక్రటరీగా షేక్ రిజ్వాన్ అన్వర్‌తోపాటు షేక్ జబ్బార్, ఎండీ.నజీరుద్దీన్, యూసఫ్, యాకూబ్ పాషా, ఖాదర్, సయ్యద్ కరీం, ఎండీ.మోసిన్‌లు బాధ్యులుగా, సభ్యులుగా ఎన్నికైనట్టు తెలిపారు.

సమ్మెకు మద్దతు



మద్దతు తెలుపుతున్న నాయకులు

దమ్మపేట: డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ గిరిజన సహకార సంస్థలో హమాలీ పనిచేస్తున్న కార్మికులు చేస్తున్న సమ్మెకు సీపీఎం నాయకులు శుక్రవారం మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు దొడ్డా లక్ష్మినారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ... గతంలో హమాలీలతో, జీసీసీ చేసుకున్న ఒప్పందం మేరకు, చెల్లించాల్సిన ఎరియర్స్‌ను వెంటనే చెల్లించాలన్నారు. డిమాండ్లను నెరవేర్చని పక్షంలో హమాలీలకు మద్దతుగా పోరాటాలకు సిద్ధంగా ఉన్నామన్నారు. భోగి సత్యం, నరసింహారావు, రొయ్యల ప్రసాద్, రాజన్న, రాజు పాల్గొన్నారు

ఎంఈఓకు సన్మానం



ఎంఈఓను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

అన్నపురెడ్డిపల్లి (చంద్రుగొండ) : బదిలీపై వెళ్లిన ఎంఈఓ సత్తెనపల్లి సత్యనారాయణకు మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతుల దహనం

భద్రాచలంటౌన్: పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో మనుధర్మ శాస్త్ర ప్రతులను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల స్వయం గౌరవ వేదిక ఆధ్వర్యంలో మనుస్మృతి దహన్ దిన్ సందర్భంగా శుక్రవారం అంబేడ్కర్ విగ్రహం వద్ద దహనం చేశారు. అలవాల రాజా పెరియార్, వైద్యులు భాను ప్రసాద్, ఈటె రాజేశ్వరరావు, గడ్డం స్వామి, మేకల లత, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, ముత్యం, రామకృష్ణ, నాగమణి, ప్రశాంతి, దీవెన తదితరులు పాల్గొన్నారు.

ఆరుగ్యారంటీలు అమలు చేయాలి

ములకలపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరుగ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని ఏఐయూకేఎస్ జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యవర్గ సభ్యుడు నూపా భాస్కర్ డిమాండ్ చేశారు. ఏఐయూకేఎస్ ఆధ్వర్యంలో ముద్రించిన వాల్‌పోస్టర్లను శుక్రవారం ములకలపల్లిలో ఆవిష్కరించారు. సంఘ డివిజన్ కార్యదర్శి నకిరకంటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి ఎర్రగొర్ల రామారావు పాల్గొన్నారు.

ముందే కూస్తున్నాయ్..

గ్రామాల్లో జోరుగా కోడిపందేలు

- స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు



బూర్గంపాడు: సంక్రాంతి పండుగ రాకముందే గ్రామాల్లో కోడిపందేలు జోరందుకున్నాయి. జిల్లాలోని పలు గ్రామాలలో గుట్టుచప్పుడు కాకుండా కోడిపందేలు నడుస్తున్నాయి. గ్రామాలకు సమీపంలోని తోటల్లో, వాగులలో ఈ వ్యవహారం సాగుతోంది. సంక్రాంతి బరిలోకి దించేందుకు పందెం కోళ్లకు ముందస్తుగా పందేలు పెడుతూ వాటి సామర్థ్యాలను గుర్తిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పందేల్లో కూడా వేలాది రూపాయలు చేతులు మారుతున్నాయి. గ్రామాల్లో కొంతమంది పందెం పుంజుల పెంపకంతోనే జీవనం సాగిస్తున్నారు. సంక్రాంతి బరిలో దించేందుకు సిద్ధం చేస్తున్న కోడిపుంజులను జూదరులకు అమ్మేందుకు కోళ్ల పెంపకందారులే గ్రామాల్లో పందేలు నిర్వహిస్తున్నారనే ప్రచారం సాగుతుంది. గెలిచిన పుంజులను ఎక్కువ ధరలకు అమ్ముతున్నారు. పందెం పుంజు ధర ఒక్కటి రూ.20 వేల నుంచి రూ.60 వేల వరకు పలుకుతుందని కొందరు పెంపకందారులు చెబుతున్నారు.

కఠినచర్యలు తీసుకుంటున్నాం



ఎస్పీ ఆదేశానుసారం కోడి పందేలు, పేకాట స్థావరాలపై దాడులు నిర్వహిస్తున్నాం. ఇటీవల పలువురిని అదుపులోకి తీసుకున్నాం. కోడిపందేలు, పేకాట నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కడైనా పందేలు, పేకాట ఆడుతున్నట్లయితే 8712682133 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారమివ్వాలి. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం.

– రమాకాంత్, టాస్క్‌ఫోర్స్ సీఐ

వాట్సప్ గ్రూపులు.. రహస్య ప్రాంతాల్లో..



రహస్యంగా సాగుతున్న పందేలకు పోలీసుల కంటపడకుండా రహస్య ప్రాంతాల్లో ఈ పందేలు జరుగుతున్నాయి. ఒకరోజు పందెం నిర్వహించిన ప్రాంతంలో కాకుండా మరునాడు మరో ప్రాంతంలో పందేలు వేస్తున్నారు. కోడిపందేల నిర్వాహకులు, జూదరులు పందేల నిర్వహణ, ఏ ప్రాంతంలో జరిపే విషయాల సమాచారమిచ్చేందుకు వాట్సాప్ గ్రూపులను ఏర్పాటుచేసుకున్నారు. పందేలు నిర్వహిస్తున్న ప్రాంతాల్లో పోలీసుల రాకపోకల సమాచారం తెలిపేందుకు గ్రామాల సరిహద్దుల్లో కొంతమంది యువకులను నిఘా పెడుతున్నారు. పోలీస్ వాహనం కాని, కొత్త వ్యక్తులు వస్తున్నట్లయితే వెంటనే సమాచారమిచ్చి వారిని అక్కడ నుంచి బయటకు వెళ్లేందుకు అప్రమత్తం చేస్తున్నారు.

దాడులు చేస్తున్నా ఆగని వైనం..

గ్రామాల్లో సాగుతున్న కోడిపందేలపై జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిఘా పెట్టారు. పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు కోడిపందేల స్థావరాలపై దాడులు నిర్వహిస్తున్నారు. ఇటీవల పలు మండలాల్లో పందేల స్థావరాలపై దాడులు చేసి పలువురిని అదుపులోకి తీసుకున్నారు. బూర్గంపాడు మండలంలోని పినపాక పట్టీనగర్‌లో, కృష్ణసాగర్‌లో, అన్నపురెడ్డిపల్లిలో, అశ్వారావుపేటలలో గత మూడురోజులలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి నిర్వాహకులను, కోడిపందేలు ఆడుతున్నవారిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు దాడులు నిర్వహిస్తున్న కోడిపందేలు మాత్రం ఆగటం లేదు. ఏదోచోట ఈ పందేల వ్యవహారం కొనసాగుతుంది. కోడిపందేల కట్టడికి పోలీస్‌శాఖ గట్టి నిఘా పెట్టింది.

నరసింహావతారంలో పర్ణశాల రామయ్య



దర్శనమిస్తున్న స్వామివారు

దుమ్ముగూడెం: పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా నాలుగో రోజు శుక్రవారం రామయ్య నరసింహావతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు అనంతరం స్వామి వారిని అలంకరించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా హైదరాబాద్‌కు చెందిన సిహెచ్.బంగారు లక్ష్మి ఆధ్వర్యంలో మారుతి చిటికెలు హరికథా నాటకం, సంపూర్ణ కోలాటం బృందం, నృసింహా సేవా వాహిని నిర్వాహకులు డా.కృష్ణచైతన్య ఆధ్వర్యంలో కోలాటం భజనలు, వేదమంత్రోచ్ఛరణ మంగళవాయిద్యాల నడుమ పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జ్ అనిల్‌కుమార్, ప్రధాన అర్చకులు శేషం కిరణ్‌కుమారాచార్యులు, భార్గవాచార్యులు, వేదపండితులు మల్లూరు రవికుమార్ శర్మ, నాలదీగల నరసింహాచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజచార్యులు, ఆలయ సిబ్బంది శివ, రాము తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో సింగరేణి పాత్ర కీలకం

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



సామగ్రి అందజేస్తున్న ఎమ్మెల్యే పాయం, జీఎం

మణుగూరు టౌన్: మణుగూరు ప్రాంత అభివృద్ధిలో సింగరేణి పాత్ర కీలకమైందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జీఎం కార్యాలయ ఆవరణలో జీఎం దుర్గం రాంచందర్ అధ్యక్షతన పరిసర గ్రామ ప్రభుత్వ పాఠశాలలకు సీఎస్‌ఆర్‌లో భాగంగా కుర్చీలు, బల్లలు, టేబుళ్లు, బీరువాల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బందికి ఎంఈఓ స్వర్ణజ్యోతితో కలిసి ఫర్నీచర్ అందించారు. కంటి శస్త్ర చికిత్సలు చేయించుకున్న వృద్ధులకు కళ్లజోడ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సింగరేణి నుంచి వస్తున్న దుమ్ముధూళిని తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. దశాబ్దకాలంలో రూ.16 కోట్లతో కమ్యూనిటీ హాల్స్, సీసీ కెమెరాల ఏర్పాటు, డ్రెయినేజీలు, సెంట్రల్ లైటింగ్ , డిగ్రీ కళాశాలలో అదనపు గదుల నిర్మాణం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా నిరుద్యోగ యువత సన్నద్ధం అయ్యేందుకు గ్రంథాలయాలు, కోచింగ్ సెంటర్ల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, అధికారులు శ్యాంసుందర్, శ్రీనివాసచారి, వెంకటేశ్వర్లు, రమేశ్, నాయకులు వై.రాంగోపాల్, కృష్ణంరాజు, కల్యాణ్‌రామ్, వెంకటరామారావు, వెంకట్రావ్, ప్రవీణ్, సింగు శ్రీనివాస్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

లారీ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ..

లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర డైరీలను పట్టణంలోని అసోసియేషన్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే పాయం, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, సుధాకర్, మున్నా లక్ష్మీకుమారి, తోట రమేశ్, కృష్ణ, బొజెడ్ల రవి, రాఘవరెడ్డి, శేఖర్‌రెడ్డి, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే ఆదినారాయణ



చంద్రుగొండ: సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఆదినారాయణ

ములకలపల్లి: సబ్బండ వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మండలకేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం అందజేశారు. సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఆరంభమయ్యేలా పక్కా ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అనంతరం పూసుగూడెంలో నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ స్థాయి వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, కారం సుధీర్, గాడి తిరుపతిరెడ్డి, కరుటూరి కృష్ణ, కుంజా రవి, భూక్యా పత్తీలాల్, సున్నం సునిత, తాటి తులసి, సురభి రాజేశ్, పాలకుర్తి సుమిత్, అమర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

దత్తత గ్రామంలో పర్యటన

చంద్రుగొండ : మండలంలోని మహ్మద్‌నగర్ గ్రామంలో ఎమ్మెల్యే ఆదినారాయణ పర్యటించారు. దత్తత తీసుకుని చేయిస్తున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు వేగవంతంగా చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. నాయకులు భోజ్యానాయక్, కీసరి కిరణ్‌రెడ్డి, ఎస్డీ సైదా, దారావత్ రామరావు, సారేపల్లి శేఖర్, గోవిందరెడ్డి, మచ్చా కుమార్, లంక విజయలక్ష్మి, రసూల్, ఫజల్‌బక్ష్ పాల్గొన్నారు.

బీటీపీఎస్‌ను అగ్రభాగాన నిలపాలి



క్రీడాకారులను అభినందిస్తున్న సీఈ బిచ్చన్న

మణుగూరు రూరల్: విద్యుదుత్పత్తిలో, క్రీడా రంగంలో బీటీపీఎస్‌ను అగ్రభాగాన నిలపాలని సంస్థ సీఈ బి.బిచ్చన్న సూచించారు. మూడు రోజులుగా హైదరాబాద్ విద్యుత్ సౌదాలో జరిగిన టీజీ జెన్‌కో ఇంటర్ ప్రాజెక్ట్స్ వాలీబాల్ టోర్నమెంట్‌లో మణుగూరు బీటీపీఎస్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. శుక్రవారం క్రీడాకారులను సీఈ అభినందించారు. డీఈలు జి.ఆనంద ప్రసాద్, ఎస్వీ సత్యనారాయణ, స్పోర్ట్స్ కార్యదర్శి కల్తీ నరసింహరావు, జట్టు మేనేజర్ బి.ఉదయ్‌కిరణ్, సభ్యులు పి.తిరుపతయ్య, కె.మధు, కె.రంగారావు, సీహెచ్ ప్రశాంత్, ఎస్.నరసింహ, జి సతీష్, జి.సంపత్, పి.ప్రవీణ్‌కుమార్, ప్రసాద్ కుమార్, గోపి, అశోక్, సత్యనారాయణ, అనిల్, వెంకట్, భరత్, రాము, సాయిప్రసాద్ ఉన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ

ములకలపల్లి: ఎస్‌ఎఫ్‌ఐ నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కల్పన శుక్రవారం ఆవిష్కరించారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు సోహెల్, సమ్రీన్, పవన్, రాజేశ్వరీ, ఇందు, కల్పన, సమీరా, కొండా చరణ్య తదితరులు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి



గిరిజనులతో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

అశ్వాపురం: గిరిజనులు ఎన్నో ఏళ్లుగా సాగుచేస్తున్న పోడు భూములకు పట్టాలివ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలపరిధిలోని మనుబోతులగూడెం గ్రామంలో గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములను పార్టీ జిల్లా కమిటీ బృందం శుక్రవారం పరిశీలించింది. ఈ సందర్భంగా గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పోడు భూముల్లో కందకాలు తవ్వుతూ గిరిజనులను ఫారెస్ట్ అధికారులు బెదిరింపులకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు పోడు భూములు సాగు చేస్తున్న అందరికి పోడు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఎన్నో ఏళ్లుగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములు సర్వే కూడా పూర్తయిందని పట్టాలు ఇవ్వకుండా గిరిజనులను తరిమికొట్టడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కారం పుల్లయ్య, రేపాకుల శ్రీనివాస్, గద్దల శ్రీనివాసరావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి



అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ మనోహర్

అశ్వారావుపేటరూరల్: రోడ్డు భద్రత నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాల్సిన బాధ్యత ఉందని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్(ఎంవీఐ) మనోహర్ అన్నారు. శుక్రవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అశ్వారావుపేటలోని ఆర్టీఏ సబ్ యూనిట్ కార్యాలయం వద్ద వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రత నిబంధనలు పాటించడంతో ప్రతి ఒక్కరూ సురక్షితమైన ప్రయాణాన్ని చేయొచ్చని, ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం ఉండదన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని, సెల్‌ఫోన్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించొద్దన్నారు. నిబంధనలు పాటించకపోతే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై రాజేష్

బూర్గంపాడు: మద్యం తాగి వాహనాలను నడిపితే కఠినచర్యలు తప్పవని ఎస్సై రాజేష్ హెచ్చరించారు. సారపాకలోని పల్లెప్రకృతి వనం వద్ద శుక్రవారం ఆయన వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే కఠినచర్యలుంటాయన్నారు. వాహనదారులు తమ వాహనాలపై ఉన్న పెండింగ్ చలానాలను వెంటనే చెల్లించాలన్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మితిమీరిన వేగం కారణంగా, మద్యంమత్తులో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు.

ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చర్ల: మండలంలోని ప్రభుత్వ భూములను తక్షణమే స్వాధీనం చేసుకోవాలని లేకుంటే గిరిజనులు భూముల్లో జెండాలు పాతి స్వాధీనం చేసుకోవాల్సి వస్తుందని గిరిజన అభ్యుదయ సేవా సంఘం అధ్యక్షుడు దుబ్బారాజు హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గోదావరి లంక భూములతో పాటు మండల కేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములు గిరిజనేతరుల చేతుల్లో ఉన్నాయని, ఆ భూములను అధికారులు తక్షణమే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. పూనెం రవికుమార్, కోరం చినముత్యాలు, వెంకటేశ్వర్లు, వీరన్న, అశోక్, రామకృష్ణ ఉన్నారు.

ధనుర్మాసం పూజలు

దుమ్ముగూడెం : మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవాలయంలో ధనుర్మాస పూజల్లో భాగంగా శుక్రవారం దీపోత్సవం కార్యక్రమాన్ని శ్రీ గోదా రంగనాయక సన్నిధిలో వైభవోపేతంగా నిర్వహించారు. అర్చకులు ఆరుట్ల రాజగోపాల్‌చార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

సెమీఫైనల్స్‌కు క్రికెట్ టోర్నమెంట్



మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అందజేస్తున్న నిర్వాహకులు

భద్రాచలంటౌన్: భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో తాళ్లూరి భారతి దేవి జ్ఞాపకార్థం తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో శుక్రవారం జరిగిన పోటీల్లో ఇల్లెందు వైఎంసీసీ జట్టు, భద్రాచలం కేఎస్‌ఆర్ జట్లు సెమీఫైనల్‌కు చేరుకున్నాయి. ఉదయం జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కుంట లెవెన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 108 పరుగులు చేయగా, తర్వాత కేఎస్‌ఆర్ జట్టు 109 పరుగులు చేసి విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకుంది. అనంతరం రెండో మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వైఎంసీసీ ఇల్లెందు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 164 పరుగుల స్కోర్ చేయగా, అనంతరం బ్యాటింగ్ చేసిన న్యూస్టార్ కొత్తగూడెం జట్టు 156 పరుగులు చేసి తొమ్మిది పరుగుల తేడాతో ఓడిపోయింది. జట్టు గెలుపులో కీలకంగా వ్యవహరించిన క్రీడాకారులకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను నిర్వాహకులు అందజేశారు. వల్లూరుపల్లి వంశీ, దొడ్డిపట్ల కోటేశ్వరరావు, తోటమల్ల వెంకట బాలయోగి, ఆట్లూరి శ్రీధర్, గుమ్ములూరి శ్రీనివాసరావు, దాట్ల శ్రీనివాసరాజు,సలీం, కోశాధికారి కుంచాల సదానందం, నాగార్జున, ఉదయ్, రమేష్ ఉన్నారు.

మహిళా విద్యకు పోరాడిన సావిత్రిబాయి

సమాజంలో మహిళలకు సముచిత స్థానం దక్కేలా వారి విద్యకోసం పోరాటం చేసిన ధీర వనిత సావిత్రిబాయి పూలే అని పలువురు వక్తలు అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఆమె స్ఫూర్తితో మహిళలు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. – సాక్షి నెట్‌వర్క్



ములకలపల్లి: సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జారె, తదితరులు



మణుగూరు రూరల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



అశ్వారావుపేటరూరల్: బీసీ సంఘం ఆధ్వర్యంలో..



దమ్మపేట: అంకంపాలెంలో..



అశ్వాపురం: తహసీల్దార్ కార్యాలయంలో..



దుమ్ముగూడెం: తహసీల్దార్ కార్యాలయంలో..



బూర్గంపాడు: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



చర్ల: గురుదేవ్ విద్యాలయంలో..



కరకగూడెంలో..



భద్రాచలంటౌన్: లిటిల్ ఫ్లవర్స్ పాఠశాలలో..